


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 20 జూలై 2024
పేజీలు 8







# పచ్చదనం - స్వచ్ఛదనం

## పరిపూర్ణమైన గ్రామం మీ సొంతం

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- పరిసరాల పరిశుభ్రత వ్యాధుల నిర్మూలనకు మూల కారణాలుగా పగడ్బందీగా చర్యలు
- వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే చేపట్టాలి.
- వ్యాధులు ప్రభలే ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు క్యాంపులు ఏర్పాటు చేయాలి
- త్రాగునీరు కలుషితం కాకుండా పరిశుద్ధమైన తాగునీరు ప్రజలకు అందజేయగా చూడాలి
- మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి. ఆహార పదార్థాలు, పారిశుధ్య కార్యక్రమాలు తనిఖీ చేయాలి.

మంత్రి డి.అనసూయ( సీతక్క)





వివరాలు 2లో


## దోమల నివారణకు... శుక్రవారం డ్రై డే

- దోమల నివారణకు ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి.
- వ్యాధులు వ్యాప్తి చెండకుండ చర్యలు చేపట్టాలి .
- టైర్లు,పూలకుండీలు, ఫ్రిడ్జ్, కొబ్బరి బోండాలు నీరు నిల్వ ఉండకుండా చూడాలి.
- 5 ఏళ్ల లోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ , జింక్ ఇవ్వాలి
- ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలి .

: జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ ,డయేరియా, విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని , ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అధికారులను జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు.శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని రిక్షా కాలనీ లో జిల్లాకలెక్టర్ పర్యటించారు . ఈ సందర్భముగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు . మునిసిపల్ అధికారులు , వైద్యాధికారుల తో కలిసి బస్తీలలో పర్యటించారు . విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన ర్యాలీని నిర్వహించారు . రిక్షా కాలనీ లో ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు, ఫ్రిడ్జ్, టైర్లు, కొబ్బరి బోండాలు తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలని, వర్షాకాలం నేపథ్యంలో పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు డయేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



వివరాలు 2లో

## రైతుల ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వాదం

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.
- పుల్కల్ ఆసుపత్రికి వెంటనే 108 పంపించుమని డీఎంహెచ్వో కు ఆదేశాలు.



పుల్కల్ మెజర్ న్యూస్; పుల్కల్ మండల పరిధిలోని గోంగ్లూర్ గ్రామంలో రుణమాఫీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఆనందం ప్రభుత్వానికి ఆశీర్వాదం అని తెలిపారు ఉమ్మడి మండలాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తున్నానని రైతుల కోసం 160 కోట్లతో కెనాల్ కాలువ సిసి నిర్మాణం త్వరలో చేపడతామని పుల్కల్ మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు, మండలం అభివృద్ధి కొరకు పుల్కల్ నుండి సదాశివపేట వెళ్లడానికి 89 కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టి జోగిపేట్ నుండి సదాసివపేట రాకపోకలు సాగించడం వలన పుల్కల్ మండలం అభివృద్ధి జరుగుతుందని మండలం మీద తనకు ప్రత్యేక శ్రద్ధ ఉందని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తన దేయమని ఆయన అన్నారు అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు సాధ్యమైనంత వరకు త్వరలోనే ప్రజలకు అందే విధంగా పూర్తి చేస్తామని తెలిపారు సింగూర్ ప్రాజెక్టు వద్ద టూరిజం ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వివరాలు 2లో

# పచ్చదనం - స్వచ్ఛదనం

## పరిపూర్ణమైన గ్రామం మీ సొంతం

మంత్రి డి.అనసూయ( సీతక్క)



మొదటిపేజీ తరువాయి...

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; అన్ని జిల్లాల డి ఎల్ పి ఓ లు డిపిఓ లతో శుక్రవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డి. అనసూయ( సీతక్క)

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ స్వచ్ఛదనం- పచ్చదనం అనే నినాదంతో గ్రామాలు పట్టణాలు పారిశుద్ధ్యం వెల్లు విరవాలని ఇందుకు గాను సంబంధిత పంచాయతీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డి అనసూయ( సీతక్క) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్ సంబంధిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సంబంధిత డిపిఓ లు డి ఎల్ పి ఓ లు పాల్గొన్నారు

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి డి. అనసూయ( సీతక్క) మాట్లాడుతూ వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉంటూ ప్రజారోగ్యరక్షనే ధ్యేయంగా గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు పర్యటించి రోజు వారి కార్యక్రమాలను పర్యవేక్షించాలని త్రాగునీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టి తద్వారా త్రాగునీరును శుద్ధి చేసి ప్రజలకు అందించాలన్నారు ఫ్రైడే డ్రై డే తప్పనిసరిగా పాటించాలని దోమలు లార్వాలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు ఆశ పంచాయతీ సెక్రెటరీ ఇంటింటికి వెళ్లి గ్రామాలలో ఎవరైనా జ్వరాలు బారిన పడినట్లయితే వారిని గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు అన్ని జిల్లాల్లో పంచాయతీ కార్యాలయాల్లో ఫాగింగ్ మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని సరిపడా బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బాల్స్ పెట్టుకోవాలన్నారు ప్రతి 15 రోజులకు ఒకసారి మండల గ్రామ జిల్లాస్థాయి రివ్యూ సమావేశాల ద్వారా ఇట్టి విషయాలు చర్చించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.ఎక్కడైనా వ్యాధులు ప్రబలితేన తక్షణమే వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు. ముఖ్యంగా నీళ్లు, ఆహార కల్తీ వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు జాగ్రత్తలు పాటించే విదంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుధ్యం ఆహార తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. దోమలు నివారణ చర్యలు పాటించాలని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఎపిఓ, మండల.ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. మండల వారీగా కేటాయించిన మేర మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయాలని సూచించారు. నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే విస్తరించే విధంగా గ్రీనరీగా తయారు చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని పంపిణీ వివరణ నమోదుతో పాటు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలన్నాభరు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎంపీఓ, ఏపీఓ, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు డిఎల్పిఓ లకు డిపిఓ లకు గ్రామాలు పారిశుద్ధ్య కార్యక్రమాలపై పలు సూచనలు చేస్తూ పంచాయతీ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఇందుకుగాను పంచాయతీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ ఒక్కరికైనా పారిశుద్ధ్య లోపంతో దోమలు కొట్టడం వల్ల డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు సోకిన యెడల ఎంపీ ఓ పంచాయతీ సెక్రెటరీ లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పరిసరాల పరిశుభ్రత అనేది ఈ కాలంలో చాలా ప్రాధాన్యత సంతరించుకునే అంశం అని ఫ్రైడే ట్రైడే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మురికి కాలువలు క్లీనింగ్ చేయాలని ఫాగింగ్ తప్పనిసరిగా జరగాలని పగటిపూట దోమలు కుట్టడం వల్ల వ్యాధులు సోకుతాయి కాబట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత డి ఎల్ పి ఓ లు డిపిఓలు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్ నూతన కార్యవర్గ సభ్యులు సన్మానించిన కార్పొరేటర్ పుష్పం నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిషన్లో ఉన్న కాకతీయ నగర్ కాలనీ లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకుని కాకతీయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకుని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో ఉన్న స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారి నివాసమాలో మర్యదపూర్వకంగా కలిసి నూతన కార్యవర్గాన్ని నూతన అధ్యక్షులు అమృత్ సాగర్ పరిచేయం చెయ్యడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గారు నూతన కార్యవర్గాన్ని పూలమాలతో,శాలువాతో సన్మానించడం జరిగింది.నూతన కార్యవర్గ సభ్యులుగా అమృత్ సాగర్(ప్రెసిడెంట్),ప్రతాప్ రెడ్డి(గౌరవ అధ్యక్షులు),ప్రభాకర్ రెడ్డి(వర్కింగ్ ప్రెసిడెంట్),నరేంద్ర బాబు(ప్రదాన కార్యదర్శి),ఉమా శంకర్ రెడ్డి(కోశాదికారి),వెంకట్ రావు(వైస్ ప్రెసిడెంట్),శేకర్ రెడ్డి(వైస్ ప్రెసిడెంట్),గోపాల్ కృష్ణ(వైస్ ప్రెసిడెంట్),శంకర్ నాయక్(వైస్ ప్రెసిడెంట్), రవి తేజ(జాయింట్ సెక్రటరీ) ,సిహెచ్ రాములు(జాయింట్ సెక్రటరీ),ఆకుల రవి(జాయింట్ సెక్రటరీ), శ్రీదర్(జాయింట్ సెక్రటరీ),అంజాద్ పటాన్(ఆర్గనైజింగ్ సెక్రటరీ),రమేష్ బాబు(ఆర్గనైజింగ్ సెక్రటరీ),సంతోష్(ఆర్గనైజింగ్ సెక్రటరీ),వెంకటేశ్వర్లు(ఆర్గనైజింగ్ సెక్రటరీ), అడ్వైజర్లు గా మహాదేవ్,కృష్ణ ముదిరాజ్,అమలేస్వర్ రావ్,జిలాని,శ్రీనివాసులు, బసవరాజ్, అశోక్ గౌడ్,శ్రీనివాస్,బాలేశ్వర్ రెడ్డి,బాలకృష్ణ గౌడ్,శేషాద్రి,మణయ్య,పాండు రంగం,అనంతయ్య,పాత కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## ఆషాడ మాసంలో గోరింటాకు సంబరాలు..



రామాయంపేట మేజర్ న్యూస్ : ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని నిజాంపేట మండల కేంద్రంలో మహిళలందరూ కలిసి గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకుంటే శుభాలు కలుగుతాయని మహిళల ప్రగాఢ నమ్మకం.గోరింటాకు అనగా గౌరీ ఇంట ఆకు అని గౌరీ దేవి గా భావించుకొని మహిళలందరము కలిసి గోరింటాకు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. హిందుత్వాన్ని పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళల సోదరీమణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలుమాజీ ఎంపిటిసి లహరి రెడ్డి,శోభ, వినోద,పావని, రజిత, వీణ,పద్మ,మంగ,శోభ,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆనందమే ప్రభుత్వానికి ఆశీర్వాదం

మొదటిపేజీ తరువాయి...

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, డిసిసి డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,గోవర్ధన్, అంజయ్య, బోయిని శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, మాజీ సర్పంచ్ యాదగిరి, సురేందర్ గౌడ్, బాలరాజ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఇమ్రాన్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, సిడిఆర్ యువసేన అధ్యక్షుడు విక్రం, గణపతి, యాదయ్య, సాజిద్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## దోమల నివారణకు... శుక్రవారం డ్రై డే

మొదటిపేజీ తరువాయి...

5 ఏళ్ల లోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ,జింక్ ప్యాకెట్స్ అందివ్వాలని అన్నారు . ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి తగు చర్యలు చేపట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . జిల్లా ప్రధాన వైద్యశాలలో సరి పడ మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని, మున్సిపల్ , వైద్య ఆరోగ్యశాఖలు అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ , అసంబంధిత అధికారులు ,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .





## అంగరంగ వైభవంగా రుక్మిణి విట్టలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఆషాడమాస ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలోని విఠలేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ రుక్మిణి విట్టలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో.. ప్రత్యేకంగా అలంకరించిన పూల పందిరిలో స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.. స్వామివారికి అధిక సంఖ్యలో మహిళలు ఒడి బియ్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు... భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. అధిక సంఖ్యలో మహిళలు పెద్దలు ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. ఆలయ కమిటీ బాధ్యులు.. గ్రామ పెద్దలు.. మురళీ పంతులు.. కిష్టారెడ్డి. వెంకటేశం.. శ్రీహరి.. మల్గొండ చంద్రశేఖర్.. సాయిరాం.. రాము.. కరణం దాసు . రాజేష్.. ప్రవీణ్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసి చైర్మన్ బుచ్చిరెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలోని రైతు వేదిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు హరత కలిగిన రైతుల సంఖ్య 84 మంది కాగా ఒక్క లక్ష లోపు లబ్ధిదారులు 73 మంది లక్ష నుండి ఒకటిన్నర లక్షలోపు రైతుల సంఖ్య ఏడు మంది రెండు లక్షల లోపు రైతుల సంఖ్య 4 మంది రైతు సోదరులకు అర్హత కలిగిన ఉన్నారని పిఎసి చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి తెలిపారు వెలిమెల రైతు వేదిక నందు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు రైతు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతలపాటి మధు డైరెక్టర్ మోహన్ రెడ్డి తెల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాములు గౌడ్ కౌన్సిలర్లు శ్రీశైలం లచ్చి రామ్ పావని నాగరాజు శ్రీపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఏడిఏ సురేష్ బాబు ఏవో శ్రీహరి సీఈవో బుచ్చిరెడ్డి లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన మాజీ మండల కోషన్ మహమ్మద్ గౌస్ పెద్దమ్మ మహమ్మద్ హిమాంబి (70) అనారోగ్యంతో శుక్రవారం మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, తక్షణ సహాయం కింద 5 వేల రూపాయల ఆర్థిక సాయం గ్రామ బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బరాజా గౌడ్, మాజీ ఎంపిటిసి అంజా గౌడ్,పర్ష గౌడ్,శ్రీనివాస్ గౌడ్,పెద్దఅంజాగౌడ్, యాదగిరి,తిరుమల గౌడ్, యాదగిరి, ఫిరోజ్,ఖలీల్,అన్వర్,సౌడ శీను, లింగం గౌడ్, వీరయ్య,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**శివాయ పల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా పాలాభిషేకం.**



రామయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట మండలం శివయిపల్లి గ్రామంలో రైతు రుణమాఫీ చేసిన సందర్బంగా మా గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటులతోపాటు రుణమాఫీ చేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకి కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, లక్ష్మాన్, కార్తీక్, కరుణాకర్, రవి, గోపాల్, బాపు, నర్సిములు,రాములు,శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కామిడీ జీవన్ రెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని సలాక్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడీ జీవన్ రెడ్డి చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైనట్లు శుక్రవారం ఆయన ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలుస్తున్నది అనే దానికి నిదర్శనం నేడు రైతులకు చేసిన రెండు లక్షల రుణమాపి అని అన్నారు. తనను వైస్ చైర్మన్ నియామకంతో పాటు మద్దూరు మండలానికి చెందిన ఇద్దరు డైరెక్టర్లుగా ఇర్రి రమణారెడ్డి చల్ల అండాలు నరసింహారెడ్డిలను నియమించినట్లు తెలిపారు. తనను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి వైస్ చైర్మన్ గా నియమించినందుకు రైతుల అభివృద్ధి కోసం మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## ఘనంగా పీర్ల పండుగ



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మొహరం పండుగను పురస్కరించుకొని పీర్లను ఊరేగింపు గా నిర్వహించారు. పీర్లను తిలకించేందుకు గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి ఊదు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కులాలకు అతీతంగా గ్రామంలో పీర్ల పండుగను ఘనంగా జరుపుకుంటామని కులమతాలకు తేడా లేకుండా గ్రామంలోని మహిళలు యువకులు దూల ఆటలాడుతారని ప్రతి సంవత్సరం ఈ పండుగను ఘనంగా నిర్వహించుకుంటామని తెలిపారు. మండల గ్రామ ప్రజలకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాఫర్,అబ్దుల్ పాషా, అబ్దుల్,ఖాసీం,ఫెరోజ్,హసీన్, షాదుల్,రఫీల్, అసిఫ్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**రోడ్డు పనులు నిలిచిపోవడం వల్లనే యాక్సిడెంట్లు**
**వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టాలని గ్రామస్తుల వేడుకోలు..**



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కంకర టిప్పర్ లారీకి ఒక వ్యక్తి అడ్డం రావడంతో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుండి వచ్చిన లారీలు టిప్పర్ను ఢీకొనడంతో కంకర టిప్పర్ రెండు బైకుల మీదికి వెళ్లడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఒక బైకు పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది ఒక బైకు పాక్షికంగా దెబ్బతిన్నది. జెసిబి సహాయంతో టిప్పర్ను బయటకు తీయడం జరిగింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు డ్రైవర్ కు మాత్రం బలమైన గాయాలు తగలడంతో మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించడం జరిగింది. నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టి సంవత్సరం దాటినప్పటికీ మండల కేంద్రంలో నేటికీ పూర్తి కాకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేషనల్ హైవే రోడ్డు ఇంజనీర్లను వివరణ కోరగా మిషన్ భగీరథ పైప్ లైన్లు వేసిన తర్వాతనే రోడ్డు వేస్తామని తెలపడం జరిగింది. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రాజవ్వ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల రాజవ్వ గురువారం రాత్రి మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశాడు.ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ రాజు సిద్ధ రాములు తిరుమలరెడ్డి నిఖిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీరంగూడ శివాలయం చౌరస్తాలో క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





అమీన్పూర్ మేజర్ న్యూస్ : పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశం మేరకు, శ్రీ రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో ఈ రోజు ఉదయం 11-30 గంటలకు అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఆగష్టు 15 తేదీ లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయడం జరుగుతుంది. ఏడుపాయల వనదుర్గ మాత సాక్షిగా అన్న మాట నెరవేర్చిన ముఖ్యమంత్రికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నది. ముఖ్యమంత్రి కృతజ్ఞతగా వారి చిత్ర పటానికి ఈ రోజు క్షీరాబిషేకం చేశాము. రుణ మాఫీ చేయటానికి తమ వంతు సహకారం అందించిన మన మంత్రివర్యులు శ్రీ దామోదర రాజ నరసింహ గారికి ధన్యవాదములు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొల్లూరి మల్లేష్, యూసుఫ్, సద్దుల మల్లేష్, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, బీరంగూడ శివాలయం ఛైర్మన్ సుధాకర్, రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సతీష్, భిక్షపతి, భవానీపూర్ శంకర్, మహిపాల్ రెడ్డి, శరత్, పెద్ద మల్లేష్, గోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, కృష్ణా యాదవ్, బిల్లి శ్రీనివాస్, ఇక్రిశాట్ మల్లేష్, ఇక్రిశాట్ మహేష్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్, ప్రవీణ్, సిద్దు, శరత్, ఈశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగేష్ మరియు కె.ఎస్.జి. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చారిత్రాత్మకం

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ప్రసంగించారు మండలంలో మీ గ్రామం నుండి అధిక మెజార్టీ ఇచ్చారు కాబట్టి అభిమానంతో ఇక్కడికి రావడం జరిగింది అన్నారు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు రుణమాఫీ విషయంలో ఎలాంటి అపోహలకు గురి కావద్దన్నారు త్వరలో నీ గృహ జ్యోతి పథకాన్ని అమలు చేస్తామన్నారు ప్రభుత్వం తన ఖర్చులను తగ్గించుకొని సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తుందని అన్నారు అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు ఎడ్ల బండి పై ఊరేగించి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు కాంగ్రెస్ నాయకులు రాజేందర్ గౌడ్ గులుగారి జనార్ధన్ ఆర్యన్ సంతోష్ విగ్రహం సుభాష్ గౌడ్ కలాలి పెరుమాళ్ గౌడ్ డి సంగమేశ్వర్ ఆకుల శ్రీనివాస్ బోయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేస్తున్న కాశీ జగద్గురువుల లింగపూజ




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం వీర శైవ సమాజ చౌకీమఠం నందు శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ సామూహిక హిత లింగార్చన మహోత్సవం 7వ సామూహిక ఇష్ట లింగార్చన, శివ పంచాక్షరి జప యజ్ఞం మరియు జగద్గురువుల పాదపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఈరోజు జగద్గురువుల సేవలో పిల్లోడి వీరన్న- జయమ్మ పుత్రుడు పిల్లోడి విశ్వనాథం భవాని వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జగద్గురువులు మాట్లాడుతూ ఈ పవిత్ర ఆషాడమాసంలో శివ పంచాక్షరి మంత్ర జప యజ్ఞం సామూహిక ఇష్టలింగార్చన మహోత్సవం అత్యంత శ్రేష్టమని అన్నారు. సదాశివపేటలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి నలుమూల గ్రామాల నుండి విచ్చేస్తున్న భక్తులను ఉద్దేశించి పూర్వజన్మ సుకృతమే ఈ కార్యక్రమంలో పాల్గొనే గొప్ప అవకాశం కలిగిందని జగద్గురువులు అన్నారు, తదుపరి జగద్గురువులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులందరికీ పాద దర్శనము మంగళ ఆశీస్సులు అపాదించారు. దీక్ష మరియు మంత్రోపదేశం కూడా జగద్గురువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, మరియు గౌరవ కార్యవర్గ సభ్యులు, సమాజ సభ్యులు భక్తులు పాల్గొని జగద్గురువుల ఆశీస్సులు అందుకొని మహాప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో బడి బాట



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణంలోని తిరుమలాపూర్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని వివరించారు.. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యమైన విద్య గురించి పలువురికి వివరించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప.. చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసిన మైనారిటీ నాయకుడు ఏకే ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్





రామచంద్రపురం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిసి శాలువతో పుష్పగుచ్ఛంతో సన్మానించిన ఏకే ఫౌండేషన్ ఛైర్మన్ పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ ఖదీర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మొహమ్మద్ కాజా, అలీ, అత్తర్, రమేష్ పటేల్, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న మోతీలాల్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులు తండాకు చెందిన నిరుపేద గిరిజన బంజారా కుటుంబానికి చెందిన కరొంటోతు మోతిలాల్ కు ఢిల్లీలోని గ్లోకల్ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రధానం చేసింది. 'అనాలసిస్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ పిక్చర్ సెటప్ అండ్ ఆప్టిమైజేషన్ బిఫోర్ బిల్లింగ్ ఆపరేషన్' అంశంపై విజయవంతంగా పిహెచ్ డి పూర్తి చేసినందున మోతిలాల్ కు ఢిల్లీలోని గ్లోకల్ యూనివర్సిటీ ప్రముఖ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరెట్ పట్టాను అందించి సత్కరించింది. ఈ సందర్భంగా పంతుల్ తండా నుండి మోతీలాల్ మొట్టమొదటి గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం పట్ల వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ముదిరాజుల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్‌కి వినతి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుల పిలుపుమేరకు పెద్ద శంకరంపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ కి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు.. రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని.. ముదిరాజులను బిసిడి గ్రూపు నుండి బీసీ ఏ లోకి మార్చాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజయ్య.. మండల ముదిరాజ్ సంఘం బాధ్యులు పల్లే బోయిన పున్నయ్య..గాండ్ల సంగమేశ్వర్ బండల్ శ్రావణ్ కుమార్.. రాములు కిషన్ మాణిక్యం గాండ్ల సాయిలు.. వినోద్ తదితరులు పాల్గొన్నారు...

# రుణమాఫీ సంబరాలు

- అన్నదాతల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి..
- రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- సీఎం,మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: దేశ చరిత్రలో రూ.2 లక్షల ఏకకాల రుణమాఫీ చేసి అన్నదాతల ఆత్మబంధువుగా సీఎం రేవంత్ రెడ్డి మారాడని ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. పంట రుణమాఫీ సంబరాల్లో భాగంగా శుక్రవారం చిన్నకోడూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు పల్లె బాల్ రెడ్డితో కలిసి సీఎం,మంత్రుల (ఫ్లెక్సీ)చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని..అందులో భాగంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ నైజం అని..గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా మొత్తం ఈ పథకానికి రూ. 31 వేల కోట్ల నిధులు కేటాయించిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతారన్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా మొత్తం భవిష్యత్తులో వచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలలో నేరుగా రైతు రుణమాఫీ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. చరిత్ర ఎరగని సంక్షేమం కాంగ్రెస్ పాలనలో సుసాధ్యమైందని.. రైతుల పార్టీగా పేరున్న కాంగ్రెస్, రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నల గుండెల్లో స్థిరస్థాయిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మ్యాకల పోచమల్లు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మిట్టపల్లి కనకరాజు, కాంగ్రెస్ ఫిషర్ మెన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు,ఎన్ఎస్ యూఐ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి మహేష్, నాయకులు సామల రాజేశం, ఎండి. బాబుమియా, కంకటి రాములు,రైతులు పాల్గొన్నారు.

# రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : రుణ మాఫీ చారిత్రాత్మక నిర్ణయమని మిరుదొడ్డి పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. శుక్రవారం డైరీ ఫామ్ రైతులు కుంట అనిల్ 2లక్షల 9వేల 250, నీల నాగయ్యకు 2లక్షల 4 వేల 518 రూపాయల రుణ చెక్కులను చైర్మన్ రాజలింగారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఏసిఎస్ ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డైరీ, ఫౌల్ట్రీ రైతులకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుంచి రైతులు మేలుకోరే నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజా పాలన అంటే ఎట్లనో ప్రజా ప్రభుత్వం అంటే ఎట్లనో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నాడని అన్నారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి అమలు చేస్తారని చెప్పారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని చెప్పినట్టే నేడు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశాడని అన్నారు. రైతుల పక్షం నిలబడిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ రాజు, భగవాన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి

- టిఆర్‌టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం ప్రణీద్ కుమార్





రామాయంపేట మేజర్ న్యూస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డి ఎ లను వెంటనే విడుదల చేయాలని టి ఆర్ టి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాయంపేట పట్టణంలోని యుపిఎస్ దామరచెరువు పాఠశాలలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ 4 డి ఎ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

40% ఫిట్ మెంట్ తో పి ఆర్ సి ని ప్రకటించాలి. లెఫ్ట్ ఓవర్ వేకెన్సీ లను వెంటనే పదోన్నతుల ద్వారా బర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికులను నియమించాలి. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించాలి.ఈ సమావేశంలో నూతనంగా ఎస్ జి టి నుండి ఏ లుగా మరియు పిఎస్ హెచ్ఎం గా పదోన్నతి పొందిన టిఆర్ టిఎఫ్ సంఘ భాద్యులను టిఆర్ టిఎఫ్ రామాయంపేట నిజాంపేట మండల శాఖల ఆద్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షలు రుణమాఫీ మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు



తూప్రాన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో గురువారం అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేయడంతోనే రైతులు ఆనందం వ్యక్తం చేశారు, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏ ఈ ఓ లు సింధు, సంతోష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మామిల్ల జ్యోతి కృష్ణ, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, రైతు సమన్వయకర్త సురేందర్ రెడ్డి, గ్రామంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు, పండుగలగా స్వీట్లు రైతులు సంతోషంతోని తినిపించుకున్నారు, ఈ కార్యక్రమంలో రైతుల పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి సందేశాన్ని విని చప్పట్లతోని ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు,

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలో మద్దూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో కలిసి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఈరోజు డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇంటి చుట్టూ పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని మురుగు నీరు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలన సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదాలు ఉంటాయన్నారు. దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదాలు ఉంటాయన్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శాంతియుత ధర్నాకు మద్దతుగా నిలిచిన

## బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్మికులకు న్యాయం జరిగే దాకా అండగా ఉంటా వాళ్లకు న్యాయం చేయడమే నా లక్ష్యం

జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం పారిశ్రామిక వాడ వివిన్ డ్రగ్స్ పరిశ్రమలో పనిచేసినా 300 మంది కార్మికులకీ గత 8 నెలలుగా వివిన్ పరిశ్రమ వేతనాలు చెల్లించలేని పరిశ్రమ యాజమాన్యం అకస్మాత్తుగా మమ్మల్ని విధుల నుండి తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడ్డాం అంటున్న కార్మికులు,పెండింగులో ఉన్న వేతనాలు చెల్లిచాలంటూ పరిశ్రమ ప్లాంట్ పైకిక్కి,యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు, వేతనాలు ఇవ్వని యెడల ఇక్కడే ఉండి ఆత్మహత్య చేసుకుంటాం అంటున్న కార్మికులు,పరిశ్రమ నష్టాల్లో ఉంది,వేతనాలు చెల్లిచలేని పరిస్థితిలో ఉంది అంటున్నా పరిశ్రమ యాజమాన్యం. శుక్రవారం కార్మికుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో అనిల్, జగన్, సుదర్శన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ. 18,000/–లు ఇవ్వాలి

**ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ విధానం రద్దు చేయాలి..**
**దుబ్బాక లో ఎమ్మెల్యే గారి పి ఏ కు వినతిపత్రం ఇస్తున్న ఆశ వర్కర్లు..**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసి పి ఏ జనార్దన్ కు ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ సి ఐ టి యు ఆద్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.అనంతరం ఆశ వర్కర్స్ యునియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.భాస్కర్ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ ఢ్ వేతనం రూ. 18,000/–లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గతంలో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని,ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు గారు. హామీలు నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలు అన్ని అంశాలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఆశా వర్కర్ల సమస్యలపైన నివేదికను అందజేస్తామని హామీఇచ్చారని తెలిపారు.వీటితోపాటు పెండింగ్ పిఆర్సి ఎరియర్స్, కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చూస్తామని, సమ్మె కాలం వేతనాలు చెల్లిస్తామని, ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీనిచ్చారని, వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీనిచ్చిందని వాటినీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. అప్పటి కమిషనర్ గారు స్పందిస్తూ రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ. 50 వేలు ఇస్తామని, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని పై అంశాల్లో ఒక్క సమ్మెకాలం వేతనాలు మాత్రమే ప్రభత్వం చెల్లించి.ఇతర సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ఇప్పటివరకు అనేకసార్లు ఆరోగ్య శాఖామంత్రి, ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారులకు అనేక విజ్ఞప్తులు తెలియజేశామని, అయినా రాష్ట్ర ప్రభుత్వం అషాల సమస్యలు పరిష్కారం చేయకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లెని ఎడల ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పై సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే కు సి ఐ టి యు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రంలో దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్,ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి,శారద,సంతోష, చేంద్రకళ, బాబాయ్, స్వరూప, భారతీ,లత, వసుందర, శోభ, మణెమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నిర్మాణం బలోపేతం కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.**
**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా పనిచేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీకి కంచుకోట అయినటువంటి హుస్నాబాద్ లో ఎప్పటి లాగే పార్టీ నిర్మాణం కోసం, బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిపిఐ నాయకత్వం కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ పక్ష నేత చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శుక్రవారం హుస్నాబాద్ లోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో జరిగిన సిపిఐ హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంకు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి ప్రసంగించారు.ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు హుస్నాబాద్ ప్రాంతంలో సిపిఐ అనేక పోరాటాలు,త్యాగాలు చేసిన చరిత్ర ఉందని, ఘన చరిత్ర కలిగిన సిపిఐ నిర్మాణం బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం, వినతుల ద్వారా కానీ ఉద్యమాల ద్వారా పరిష్కరించడానికి ముందుండాలని కార్యకర్తలను ఉద్దేశించి చాడ వెంకటరెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ పార్టీ నాయకత్వం వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా పోటీ చేయడానికి సిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరుపై ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని వ్యతిరేక విధానాలు అవలంబించే ప్రభుత్వాలపై పోరాటాలకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణ,యెడల వనేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొయ్యడ కొమురయ్య, గూడ పద్మ,ఏగ్గోజు సుదర్శన్ చారి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, సిపిఐ నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీటి నిల్వకు ప్రత్యామ్నాయ చర్యలు ఎంపీడీవో రామ్మోహన్



మద్దూర్/మేజర్ న్యూస్ ద్వారా మద్దూర్ మండల కేంద్రం నుండి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో మెయిన్ రోడ్డు పక్కన గ్రామంలోని పలు వీధుల నుండి మురికి కాలువల ద్వారా వచ్చిన నీరు నిలిచి దుర్వాసన వస్తుందని దీంతో ప్రజలు ప్రయాణికులు తహనదారుడు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు శుక్రవారం ఎంపీడీవో రామ్మోహన్ వివరించారు. ఈ సమస్యపై ఎంపీడీవో రామ్మోహన్ వెంటనే స్పందించి జెసిపి సహాయంతో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. మురికి నీరు నిలవకుండా కాలువను తవ్వించి మురికి నీరు వెళ్ళిపోయే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో వాహనదారులు ప్రయాణికులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతుల్లో నెలకొన్న సంబరం


**దుబ్బాక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న.**
**దుబ్భాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**



దుబ్బాక మేజర్ న్యూస్: తెలంగాణా రాష్టంలో నేడు పండగా వాతావరణనీ నెలకొందిని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికావర్గ ఇంచార్జ్ చేరుకుశ్రీనివాస్ రెడ్డీ అన్నారు. దుబ్బాక లోని రైతు వేదికలో వ్యవసాయ అధికారులు అధ్యర్యంలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమంలో దుబ్బక నియోజకవర్గ రైతులతో కార్యమం లో పాల్గొన్నారు.ముఖ్యమనీత్రి రేవంత్ రెడ్డీ వీడియె కాన్ఫరెన్స్ లొ కాంగ్రెస్ నాయకులు రైతు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన దాఖలలు లేవన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాపి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చేశారు. మళ్లీ రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమ కోసం కృషి చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఎప్పుడు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు జనరల్ సెక్రటరీలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్సీ సెల్ బీసీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.రైతు నేస్తం పథకం క్రింద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2 లక్షల రైతు రుణమాఫీ కార్యక్రమానికి హాజరైన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడు విడతలుగా రుణ మాఫీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నదని మిరుదొడ్డి మండల రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల సుదర్శన్ ఉపాధ్యక్షులు హర్షద్, మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, పి ఎ సి ఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, తాజా మాజీ సర్పంచులు అల్వాల కిష్టయ్య, ధర్మారం బాగులు మల్లుపల్లి భూపతి గౌడ్, అందే శంకర్, చెన్నై భూపాల్ గౌడ్, సీనియర్ నాయకులు భూమా గౌడ్ మండల పూదూరి మహేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జహంగీర్, నాయకులు మహమ్మద్ ఎదుల్, ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ వరద మహేందర్, మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ బ్లడ్ డోనర్ అండ్ మోటివేటర్ అవార్డుకు ఎంపికైన యోగా గురువు బిక్షపతి రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బెస్ట్ బ్లడ్ డోనర్ అండ్ మోటివేటర్ 2024 అవార్డుకు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు యోగా గురువు సర్ రెడ్డి బిక్షపతి రెడ్డి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని ముషీరాబాద్ వైశ్య హోటల్ లో నిర్వహించే కార్యక్రమంలో అవార్డును బిక్షపతి రెడ్డి అందుకోనున్నట్లు తెలిపారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణ ఔత్సాహికుల పాలిట వరం ఈ డిస్ట్రిక్ మేనేజర్ సందీప్

**ఔత్సాహికులు 9100678543 నంబర్కు వాట్సప్ లో వివరాలు పంపాలి ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్స్ ద్వారా విస్తృత ప్రచారం**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేదీ వరకు పంపాలని ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ తెలిపారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డిఎల్పిఓ లకు డిపిఓ లకు ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ ఎం పి ఓ డిపిఓ డిఎల్పిఓ ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసుకొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఔత్సాహికులకు, విద్యార్థిని విద్యార్థులకు చక్కటి వేదికగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని ఈడీఎం పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ కు చెందిన 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్ కు వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 వరకు ఉందన, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్ లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇంటింటా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ శరత్ ఎం పి ఓ లు డి ఎల్ పి ఓ లు డిపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొగోతం బాలచంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు బాలచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు పార్టీ నాయకులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను తప్పకుండా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి నరసయ్య,కొమురవెల్లి మాజీ డైరెక్టర్ తాళ్లపల్లి రమేష్,యువజన నాయకులు ఆరుట్ల వినీత్ బాబు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కాళీమాత ఆలయ వార్షికోత్సవం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిలాపూర్ కాళీమాత ఆశ్రమంలో పరమ యోగిని కాళీమాత ఆధ్వర్యంలో నేటి నుంచి కాళీమాత ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. వార్షికోత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు శనివారం ఉదయం 6:30 గంటలకు అఖండ దీపారాధన, సర్వ దేవత పూజ 7 గంటలకు కాళీమాతకు అభిషేకం, 7: 30 గంటలకు మహా రుద్ర చండీయాగం, 9:30 గంటలకు కుంకుమార్చన, లక్ష పుష్పార్చన, 10:00 గంటలకు పరమయోగిని కాళీమాత పాదపూజ, రెండవ తేదీ ఉదయం 6:30 గంటలకు సర్వ దేవత పూజ, 7:00 గంటలకు కాళీమాత అభిషేకం, 7:00 గంటలకు మహా రుద్ర చండీయాగం 9 గంటలకు కుంకుమార్చన మధ్యాహ్నం 2:00 గంటలకు పరమయోగిని కాళీమాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు వివరించారు.

# 5కెవి సబ్ స్టేషన్ ప్రారంభించిన విద్యుత్ ఎస్ ఈ మాధవ రెడ్డి

**గ్రామాల ప్రజల 10 సంవత్సరాల కల నెరవేర్చిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మండల ప్రజలకు ఇంకా ఎంతో చేయాల్సి ఉంది కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి**





పుల్కల్ మేజర్ న్యూస్; మండల పరిధిలోని పెద్ద రెడ్డి పేట గ్రామ శివారులో ఉన్న 3.5 ఐగ సబ్ స్టేషన్ ద్వారా పెద్ద రెడ్డి పేట, సింగూర్, మంతూర్, రైపాడ్ గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగేది, ఈవిషయాన్ని ఆ గ్రామాల రైతులు, ప్రజలు మంత్రిగారి దృష్టికి తీసుకరావడంతో, అనునిత్యం ఈ గ్రామాలకు 24 గంటల పాటు నిరంతరం విద్యుత్ అందించేందుకు మంత్రి గారు చొరవ తీసుకొని తక్షణమే 5 ఐగ ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయడం విద్యుత్ ఎస్ ఈ మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించడం జరిగింది. దీనివల్ల ఈ 4 గ్రామాల రైతులకు, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా 24 గంటల విద్యుత్ సరఫరా కానుంది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు, ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేసి దామోదర రాజనరసింహ కు అభినందనలు తెలియజేసారు. రానున్న రోజుల్లో మండలాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తామని మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి తెలిపారు.

# ఐఐటీ జామ్‌లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థిని రీతి దత్తా



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని బీఎస్సీ స్టాటిస్టిక్స్ విద్యార్థిని రీతి దత్తా చౌధురి ఎమ్మెస్సీలో ప్రవేశం కోసం నిర్వహించిన ఐఐటీ జాయింట్ అడ్మిషన్ టెస్టో 333 అఖిల భారత ర్యాంక్ సాధించింది. దీనితోపాటు, సీయూఈటీ పీజీ పరీక్షలో కూడా ఆమె ప్రతిభ కనబరిచి, మనదేశంలోని అనేక ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి మార్గం సుగమం చేసింది.రీతి యొక్క అత్యుత్తమ ప్రదర్శన హైదరాబాద్ విశ్వవిద్యాలయం (15వ ర్యాంకు), బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, పాండిచ్చేరి విశ్వవిద్యాలయం (10వ ర్యాంకు), తమిళనాడులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం (1వ) ర్యాంకు)తో సహా అగ్రశ్రేణి సంస్థలలో ఆమెకు సీట్లను సంపాదించి పెట్టింది. ఇది ఆమె విద్యా నైపుణ్యాన్ని ఎత్తిచూపడమే గాక, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితశాస్త్ర విభాగం అందిస్తున్న అత్యుత్తము విద్యకు కూడా నిదర్శనంగా నిలుస్తోంది. గీతం విశ్వవిద్యాలయంలోని అధ్యాపకుల నుంచి తనకు లభించిన అమూల్య మద్దతు, మార్గదర్శకత్వానికి రీతి దత్తా కృతజ్ఞతలు తెలియజేశారు. 'నా' అధ్యాపకుల తిరుగులేని మద్దతు, మార్గదర్శనం లేకుండా ఈ విజయం సాధ్యం కాదు. వారి అంకితభావం, ప్రోత్సాహం నా విద్యా ప్రయాణానికి మూలస్తంభంగా ఉన్నాయి. నా లక్ష్యాల కోసం శ్రద్ధగా పనిచేయడానికి నాకు శక్తినిస్తాయి' అని ఆమె పేర్కొన్నారు. మంచి ర్యాంకు సాధించిన రీతి దత్తాను గీతం. ఉన్నతాధికారులు, అధ్యాపకులు, సహచర విద్యార్థులు ప్రశంసించారు.

# రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీరంగూడ శివాలయం చౌరస్తాలో క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశం మేరకు, రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి అమీనుపూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఆగష్టు 15 తేదీ లోగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయడం జరుగుతుంది. ఏడుపాయల వనదుర్గ మాత సాక్షిగా అన్న మాట నెరవేర్చిన ముఖ్యమంత్రికి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అమీనుపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నది. ముఖ్యమంత్రి కి కృతజ్ఞతగా వారి చిత్ర పటానికి ఈ రోజు క్షీరాభిషేకం చేశాము. రుణ మాఫీ చేయుటానికి తమ వంతు సహకారం అందించిన మన మంత్రివర్యులు దామోదర రాజ నరసింహ కి ధన్యవాదములు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, యూసుఫ్, సద్దుల మల్లేష్, ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, బీరంగూడ శివాలయం ఛైర్మన్ సుధాకర్, రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సతీష్, భిక్షపతి, భవానీపూర్ శంకర్, మహిపాల్ రెడ్డి, శరత్, పెద్ద మల్లేష్, గోపాల్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, కృష్ణా యాదవ్, బిల్లి శ్రీనివాస్, ఇక్రిశాట్ మల్లేష్, ఇక్రిశాట్ మహేష్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్, ప్రవీణ్, సిద్ధు, శరత్, ఈశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగేష్ మరియు కె.ఎస్.జి. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు ముఖ్యమంత్రికి పాలాభిషేకం





అక్బర్ పేట /భూంపల్లి/మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మిరుదొడ్డి/అక్బర్పేట, భూనీపల్లి మండలాల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి శుక్రవారం రోజున దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ పెద్ద పండగ వాతావరణం లో రైతులు జరుపుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో మే ఆరో తారీకు 2022లో రాహుల్ గాంధీ తెలంగాణ రైతాంగానికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ నీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కిందన్నారు. తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రణంగంలో సోనియా గాంధీ 6 గ్యారంటీలో భాగంగా రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏడు నెలల కాలంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గతంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కేంద్రంలోని మన్మోహన్ సింగ్ సర్కారుకు దక్కిందని నేడు తిరిగి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ చరిత్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేబినెట్ కు మరియు కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తానని 2014లో వాగ్దానం చేసి నాలుగు విడతలుగా 12000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని అలాగే 2018లో మళ్లీ రుణమాఫీ చేస్తానని ఎలక్షన్ వస్తుందని 2023లో రుణమాఫీ గురించి 9000 కోట్లు మాఫీ చేసి కొంతమంది రైతులకే వర్తింపజేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తోటి ఏర్పడితే రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల రూపాయల్లో అప్పుల ఊబిలో నెట్టిన ఏడు నెలల లోపు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ క్యాబినెట్ కు దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ ఎంపిపి గజ్జెల సాయిలు, పీఏసిఎస్ చైర్మన్ లింగాల రాజ లింగారెడ్డి,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సా గౌడ్, భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచులు పోతారం అనసూయ ప్రతాప్, మాజీ సర్పంచ్ మధు, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు చాట్లపల్లి బాల గౌడ్, కోనపురం బాలు యాదవ్, మండల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కమట మల్లేశం, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, కోరంద రవీందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, షేర్ పల్లి స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ ఊరటనిచ్చింది



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చిన విధంగా ఏడు నెలల కాలంలోనే పదకొండు లక్షల యాభై వేల మంది రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం రైతులకు పెద్ద ఊరటనిచ్చిందని హుస్నాబాద్ నియోజకవర్గ రైతు ఐక్యత సంఘం కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడుల సమయంలో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల అప్పుల బాధ నుండి సన్నగారూ చిన్న కారు రైతులకు చాలావరకు లబ్ది జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో జాతీయ నేర పరిశోధన సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం రాష్ట్రంలో 7800 మంది అప్పులు తట్టుకోలేక రైతులు చనిపోయారని ఈ పరిస్థితులు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఆత్మవిశ్వాసం ఇచ్చినట్టు అయిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలి ఎమ్మెస్ స్వామి నాథన్ సూచించిన విధంగా వరి మొక్కజొన్న పత్తి మొత్తం 18 రకాల పంటలకు పెట్టుబడిపై అదనంగా యాభై శాతం మద్దతు ధర కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్‌గా శైలజ అనర్హత

## కోర్టు జడ్జిమెంట్ కాపీలను అడిషనల్ కలెక్టర్‌కి అందజేసిన నరసింహరాజు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లో 10వ వార్డులో భూరం శైలజ అనే మహిళా చౌదరి సామాజిక వర్గానికి చెందిన వారు2020సం లో జరిగిన మున్సిపల్ జనరల్ ఎలక్షన్సలో బీసీ జనరల్ లో కౌన్సిలర్ గా పోటీ చేసి గెలవడం జరిగింది.రెండో స్థానంలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి నర్సింహా రాజు విషయం తెలుసుకొని సంగారెడ్డి జిల్లా కోర్టుని ఆశ్రయించడం జరిగింది.నాలుగునర(4.1/2) సంత్సరాల తర్వాత జిల్లా కోర్ట్ జడ్జి, రెండో స్థానంలో ఉన్న నర్సింహా రాజు ని ఎలక్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జడ్జిమెంట్ కాపీ ని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ని కలిసి జడ్జిమెంట్ కాపీ ఇవ్వడం జరిగింది అని ఆయన మీడియాకు తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింహా రాజు కి తగిన న్యాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ గోపాలమ్మ ,పి.లక్ష్మా రెడ్డి , గుండ్ల మహేందర్ రెడ్డి , నర్సింహా రాజు , రాజ్ గోపాల్ , వెంకటయ్య ,వి.ప్రవీణ్ రెడ్డి , బషీర్ , ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వెళ్లిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

భారతదేశంలోనే ఉత్తమ కలెక్టర్గా అంతకుముందు ప్రధానమంత్రి అవార్డు అందుకున్న కలెక్టర్
ఢిల్లీలో మరొక అవకాశం తో పరిపాలన సంస్కరణలు. ప్రజా ఫిర్యాదుల విభాగం ద్వారా భారతీయ పాలనా.
ప్రజా విధానంఅంశంపై బంగ్లాదేశ్ డిప్యూటీ కమిషనర్స్, జిల్లా కలెక్టర్లకు శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; భారత కేంద్ర మంత్రిత్వ శాఖ పరిధిలోని పరిపాలన సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం భారతీయ పాలనా మరియు ప్రజా విధానం అనే అంశంపై బంగ్లాదేశ్ దేశానికి చెందిన డిప్యూటీ కమిషనర్స్ తో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై చేపట్టిన చర్యలు గురించి పూర్తిస్థాయిలో వివరించారు దీంతో పాటు గతంలో ఆసిఫాబాద్ కలెక్టర్గా పని చేసిన సమయంలో ఇన్నోవేటర్ ప్రోగ్రాంలో భాగంగా వాటి గుర్తింపుగా వచ్చిన ప్రధానమంత్రి అవార్డుకు సంబంధించిన వివరాలు కలెక్టర్లకు ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.అలాగే ప్రస్తుతం దేశంలో సుపరిపాలన పై చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా అందరికీ తెలియజేశారు. దీనికి సంబంధించి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుపరిపాలన పై అవగాహన కల్పించడం పట్ల ఆయన్ను ఆయా శాఖల ఉన్నతాధికారులు ఇతర దేశస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు రాహుల్ రాజ్ ను అభినందించారు. ఈ సందర్భంగా సుపరిపాలన అనే అంశంపై శిక్షణ ఇచ్చిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు అభినందిస్తూ మెమెంటో అందించారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



కుకునూరు పల్లి,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి శుక్రవారం రోజున పాలాభిషేకం చేసి స్వీట్లు పండ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆపరేటివ్ డైరెక్టర్ చారి వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం మాజీ సర్పంచులు నరేందర్,కందూరి ఐలయ్య,రెడ్డమైన రవీందర్, రవి, సత్యం గౌడ్,చంద్రం కనకయ్య, కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.